
www.vishalabharati.com
epaper:vishalabharati.com
గురువారం, హైదరాబాద్
26 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



గాంధీని భారీ మెజారిటీ తో
## గెలిపించుకుంటాం
4



## బస్తీ దవాఖానలు తనిఖీ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి జిల్లాలోని కమలానగర్, చెంగిచెర్ల & యమ్నంపేట్ ఆకస్మిక తనికీ చేసి అవుట్ పేషెంట్, NCD (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్), ANC (యాంటెనాటల్ కేర్), ఫార్మసీ మరియు స్టాక్ రిజిస్టర్‌లను క్షుణంగా పరిశీలించారు.

3



## సంక్షేమానికి ఓటర్ల మద్దతు

- అభివృద్ధికి మారుపేరు బీఆర్ఎస్
- గులాబీ పార్టీకి మద్దతుగా ముస్లిం, మైనార్టీలు
- కారుకే తమ ఓటంటున్న జనం
- పాదయాత్ర లో సాయన్న వారసులు

3



## ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు

- సర్వేనెంబర్ 63 లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత
- చర్యలు తప్పవంటూన్న తహసీల్దర్ హసీన

4




**'తప్పడు పత్రాలతో దందా?'**

అవినీతికి ఏదీ అడ్డుకాదన్నట్లు ఆ ఎమ్మెల్యే పీఏ వ్యవహారాలు నడుపుతున్నారట. తప్పడు బిల్లులు సృష్టించి సీఎం రిలీఫ్ ఫండ్ కొట్టేస్తున్నారట పీఏ. శివారులోని కొన్ని ప్రైవేటు ఆస్పత్రులతో మిలాఖతై డబ్బులను నొక్కేస్తున్నారట. తనకు పీఏ అత్యంత నమ్మకస్తుడిగా మెలగడం వల్ల... ఆ ఎమ్మెల్యే వెనుకాముందు చూసుకోకుండా పేపర్లపై సంతకాలు పెట్టేస్తుంటారట. దీంతో ఆ ఎమ్మెల్యే పెట్టుకున్న నమ్మకాన్ని తన అవినీతికి వాడుకుంటూ... నమ్మకాన్ని వమ్ము చేస్తూ అక్రమాలకు తెరలేపినట్టు చెబుతున్నారు.

# బీఆర్ఎస్‌కు షాక్

- ఎన్నికల వేళ భారీ కుదుపు
- సీఎంఆర్ఎఫ్ స్కామ్‌లో దర్యాప్తుకు రంగం సిద్ధం?
- పీఏ అవినీతితో ఎమ్మెల్యేకు తంటాలు

**రంగారెడ్డి ప్రతినిధి, విశాలభారతి :**

ఎన్నికలకు ఇంకా నెలరోజుల సమయంలో ఆ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో కలవరం మొదలైందా..? ఎన్నికలకు ముందు గట్టి షాక్ తగిలే ప్రమాదం పొంచివుందా.? హైదరాబాద్ శివారు ప్రాంత బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఒకరు చేయని తప్పుకు బలి కావాల్సిన పరిస్థితులు వచ్చాయా..? అవుననే అంటున్నాయట ప్రస్తుత పరిస్థితులు. పీఏ చేసిన అవినీతి, అక్రమాలు ఆ ఎమ్మెల్యే మెడకు చుట్టుకునేలా కన్పిస్తున్నాయట. సీఎం సహాయనిధి పథకంలో స్కామ్‌పై దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశాలివ్వబోతున్నట్లు తెలుస్తోంది. విచారణ మొదలై స్కామ్ జరిగిందని తేలితే ఆ ఎమ్మెల్యేకు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

**'తప్పడు పత్రాలతో దందా?'**

అవినీతికి ఏదీ అడ్డుకాదన్నట్లు ఆ ఎమ్మెల్యే పీఏ వ్యవహారాలు నడుపుతున్నారట. తప్పుడు బిల్లులు సృష్టించి సీఎం రిలీఫ్ ఫండ్

..మిగతా |2| లో



## టిడిపి నుంచి బిజెపిలో చేరిన యువత

### కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన రవి కుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కి ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు వచ్చి బిజెపి పార్టీలో చేరుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ అన్నారు.బుధవారం రవికుమార్ యాదవ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లోకి వివిధ కాలనీల నుంచి పెద్ద ఎత్తున చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు,నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగరేయడానికి చాలామంది యువత ఎదురుచూస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి

..మిగతా |2| లో

## తెలంగాణ సంస్కృతి సంప్రాదయాలు గొప్పవి

- తండ్రి దద్దత్రేయ వారసత్వాని కొనసాగిస్తున్న విజయలక్ష్మి
- అలాయ్ బాలయ్ కార్యక్రమంలో మంత్రి తలసాని



**నాంపల్లి,విశాలభారతి:** తెలంగాణ సంస్కృతి, ఆచారాలు ఎంతో గొప్పవని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో హరియానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2005 సంవత్సరంలో దత్తాత్రేయ గారు

..మిగతా |2| లో



# టిడిపి నుండి బిజెపిలో చేరిన యువత

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కి ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు వచ్చి బిజెపి పార్టీలో చేరుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్ అన్నారు. బుధవారం రవికుమార్ యాదవ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలోకి వివిధ కాలనీల నుంచి పెద్ద ఎత్తున చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు,నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగరేయడానికి చాలామంది యువత ఎదురుచూస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి కండవకప్పి సాదరంగా ఆహ్వానించారు. మీ అందరికీ అండగా నేను ఉంటానని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంతోష్ ముదిరాజ్,వసంత్, శ్రీను, రాఘవేంద్ర,అజయ్,మురళి, అరవింద్,మోహన్,నాగరాజు, మహేష్,తదితరు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు షాక్

**రంగారెడ్డి ప్రతినిధి, విశాలభారతి :**

ఎన్నికలకు ఇంకా నెలరోజుల సమయంలో ఆ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో కలవరం మొదలైందా..? ఎన్నికలకు ముందు గట్టి షాక్ తగిలే ప్రమాదం పొంచివుందా.? హైదరాబాద్ శివారు ప్రాంత బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఒకరు చేయని తప్పుకు బలి కావాల్సిన పరిస్థితులు వచ్చాయా..? అవుననే అంటున్నాయట ప్రస్తుత పరిస్థితులు. పీఏ చేసిన అవినీతి, అక్రమాలు ఆ ఎమ్మెల్యే మెడకు చుట్టుకునేలా కన్పిస్తున్నాయట. సీఎం సహాయనిధి పథకంలో స్కామ్‌పై దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశాలివ్వబోతున్నట్లు తెలుస్తోంది. విచారణ మొదలై స్కామ్ జరిగిందని తేలితే ఆ ఎమ్మెల్యేకు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

**'తప్పడు పత్రాలతో దందా?'**


అవినీతికి ఏదీ అడ్డుకాదన్నట్లు ఆ ఎమ్మెల్యే పీఏ వ్యవహారాలు నడుపుతున్నారట. తప్పుడు బిల్లులు సృష్టించి సీఎం రిలీఫ్ ఫండ్ కొట్టేస్తున్నారట పీఏ. శివారులోని కొన్ని ప్రైవేటు ఆస్పత్రులతో మిలాఖతై డబ్బులను నొక్కేస్తున్నారట. తనకు పీఏ అత్యంత నమ్మకస్తుడిగా మెలగడం వల్ల... ఆ ఎమ్మెల్యే వెనుకాముందు చూసుకోకుండా పేపర్లపై సంతకాలు పెట్టేస్తుంటారట. దీంతో ఆ ఎమ్మెల్యే పెట్టుకున్న నమ్మకాన్ని తన అవినీతికి వాడుకుంటూ... నమ్మకాన్ని వమ్ము చేస్తూ అక్రమాలకు తెరలేపినట్టు చెబుతున్నారు.

**'ఎమ్మెల్యే సొంతూరు నుంచే ఫిర్యాదు'**

ఎమ్మెల్యే సొంతూరు నుంచే పోలీసులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు వెళ్లినట్లు చెబుతున్నారు. రూ.1.20లక్షల చెక్కును రెండు భాగాలుగా చేసి స్కామ్‌కు వ్యూహ రచన చేశారట. ఇందులో సగం బాధితునికి ఇచ్చినా...రెండో భాగం తమకు ఇవ్వాలని పీఏ ఒత్తిడి తేవడంతో వివాదానికి దారి తీసి... ఫిర్యాదుల వరకు వెళ్లినట్లు చెబుతున్నారు. వెంటనే స్పందించిన సీఎంఆర్ఎఫ్ విభాగం దీన్ని సీరియస్‌గా తీసుకుందట. దీంతో ఈ వ్యవహారమంతా తెలిసి కూడా ఆ ఎమ్మెల్యే ఇంకా పీఏను అందలమెక్కించుకోవడం సర్వత్రా అనుమానాలకు తావిస్తోందంటున్నారు.

'ఆ ఎమ్మెల్యేకు గడ్డు పరిస్థితులు'

అసలే ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఎదురవుతోంది. ఎక్కడ చూసినా కాంగ్రెస్సే గెలుస్తుందన్న టాక్ వినబడుతోంది. ఇలాంటి తరుణంలో తనపై ఎలాంటి ఆరోపణ రావొద్దని ఆ ఎమ్మెల్యే భావిస్తుంటే... పీఏ చేసిన తప్పుడు వ్యవహారం తన మెడకు చుట్టుకొని, ఎన్నికల్లో వ్యతిరేక పవనాలు వీచే అవకాశముందన్న మదనం ఆయనలో మొదలైనట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేను కలిసేందుకు ఎవరికీ అవకాశం ఇవ్వకుండా... ఓ నలుగురు మార్నింగ్ బ్యాచ్‌ను తయారు చేశారట ఆ పీఏ. వారు చెప్పిందే నిజమనే భావనలో ఎమ్మెల్యే ఉంటున్నారట. ఇదంతా పార్టీకి మైనస్‌గా మారబోతోందని కొందరు కిందిస్థాయి నేతలు చెప్పినా విన్పించుకునే పరిస్థితి లేదట. ఎమ్మెల్యే మంచివారే అయినా... పీఏ సహా ఇద్దరు ముగ్గురు చేస్తున్న వ్యవహారాలు ఆయనకు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశముందంటున్నారు విశ్లేషకులు.



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు గొప్పవి

- **తండ్రి దద్దత్రేయ వారసత్వాని కొనసాగిస్తున్న విజయలక్ష్మి**
- **అలాయ్ బాలయ్ కార్యక్రమంలో మంత్రి తలసాని**

**నాంపల్లి,విశాలభారతి:** తెలంగాణ సంస్కృతి, ఆచారాలు ఎంతో గొప్పవని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో హరియానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2005 సంవత్సరంలో దత్తాత్రేయ గారు ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తుండటం అభినందనీయం అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించే ఉద్దేశం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. చెడు పై మంచి సాధించిన విజయానికి నిదర్శనంగా విజయ దశమి జరుపుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి మన రాష్ట్రం కు చెందిన వారిని మాత్రమే కాకుండా ఇతర



రాష్ట్రాల కు చెందిన ప్రముఖులను కూడా ఆహ్వానించడం జరిగిందని, దీని వలన మన సంస్కృతి గురించి వారికి కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు, వివిధ రకాల వంటకాల ను వడ్డించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు.





# బస్తీ దవాఖానలు తనిఖీ

**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బస్తీ దవాఖానలు తనిఖీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి జిల్లాలోని కమలానగర్, చెంగిచెర్ల & యమ్నంపేట్ ఆకస్మిక తనికీ చేసి అవుట్ పేషెంట్, NCD (నాన్‌కమ్యూనికేబుల్ డిసీజెస్), ANC (యాంటెనాటల్ కేర్), ఫార్మసీ మరియు స్టాక్ రిజిస్టర్‌లను క్షుణంగా పరిశీలించారు.

బస్తీ దవాఖాన కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని డాక్టర్ రఘునాథస్వామి పిహెచ్‌సి/యుపిహెచ్‌సి వైద్యాధికారిని ఆదేశించారు, ప్రత్యేకించి సమయపాలన, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ రక్త నమూనా సేకరణలు, మందుల స్టాక్, రికార్డుల నిర్వహణ మరియు ఆన్‌లైన్ పోర్టల్‌లలో సరైన అప్‌డేషన్లు, మెడికల్ అధికారులు లేదా సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# యువతి బలవన్మరణం

**మేడ్చల్ ,విశాలభారతి:** యువతి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ పట్టణంలో జరిగింది. తాను సంబంధం నెరుపుతున్న యువతికి మరొక వ్యక్తితో పెళ్లి కావడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుంది. మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అస్సాం రాష్ట్రానికి చెందిన యాస్మిన్ సుల్తానా(18) మేడ్చల్ పట్టణంలోని కిందిబస్తీలో అద్దెకు ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. తాను సనా అనే యువతితో దాదాపు 8 నెలలుగా సంబంధంతో ఉంది. ఈ కారణంగా మేడ్చల్ కు వచ్చి ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. అయితే సనాకు ఇటీవల మరొక వ్యక్తితో పెళ్లి జరగడంతో మనస్థాపానికి గురై యాస్మిన్ సుల్తానా సోమవారం తన మరో స్నేహితురాలు యార్మిత్ కౌర్ ఫోన్ చేసి తన వద్దకు రావాలని కోరింది. అయితే ఆమె ఆరోగ్యం బాగా లేకపోవడంతో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో మేడ్చల్ లో సుల్తానా నివాసం ఉండే ఇంటికి వచ్చింది. అప్పటికే సుల్తానా దూలానికి చున్నీతో సుల్తానా ఉరేసుకొని చనిపోయి ఉంది. గమనించిన మృతురాలి స్నేహితురాలు పోలీసులకు సమాచారం అందించింది. సుల్తానా సోదరి మోరామి బేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలి

**ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్**

**అల్వాల్, విశాలభారతి:** మల్కాజ్గిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. 135 డివిజన్ సబిత అనిల్ కిషోర్ వారి పార్టీ కార్యాలయం వద్ద ప్రజలతో మమేకమై బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదరించే పార్టీ బిఆర్ఎస్ అని కాంగ్రెస్ కు గత 30 సంవత్సరాలుగా సేవలు చేసిన తనకి మిగిలింది అవమానమేనని వెల్లడించారు.




బిఆరెస్ లో అలాంటి అవమానాలకు తావులేదని, బిఆర్ఎస్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 135 వ డివిజన్ సబిత అనిల్ కిషోర్, సంతోష్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మోసిన్, జామ మహేందర్, మల్లేష్, వసుందరి, ఆషారాణి, రాజు, రామకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తువులని అందజేసిన ఉప సర్పంచ్ నర్సింగ్ రావు

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని మునీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులను పంపిణీ చేసిన మునిరాబాద్ గ్రామ ఉపసర్పంచ్ గుండ్రోల్ల నర్సింగరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామ ప్రజలకు ఇబ్బందులు పడకుండా చెత్తా చెదారాలు తీసివేస్తూ గ్రామాన్ని పరిశుద్ధంగా ఉంచడమే ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం వారి ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న పరిశుద్ధ సిబ్బందికి వస్త్రాలు అందజేయడం నా బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టి మిల్ల గణేష్ నేత కో ఆప్షన్ సభ్యుడు గుర్రం దేవేందర్ ఆపరేటర్ నాగరాజు యాటల కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## సంక్షేమానికి ఓటర్ల మద్దతు

- అభివృద్ధికి మారుపేరు బీఆర్ఎస్
- గులాబీ పార్టీకి మద్దతుగా ముస్లిం, మైనార్టీలు
- కారుకే తమ ఓటంటున్న జనం
- పాదయాత్రలో సాయన్న వారసులు

**సికింద్రాబాద్ కంటోన్మెంట్, విశాలభారతి:** సంక్షేమం, అభివృద్ధి కి పెద్దపీట వేసిన పార్టీ కారు గుర్తు పార్టీని మరోసారి అధికారం అందించాల్సిన అవసరం ఉందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత ఓటర్లకు పిలుపునిచ్చారు. సీఎం కెసిఆర్ చేపట్టిన పథకాలు ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడ్డాయాని వివరించారు. మరోసారి గులాబీ బాస్ కెసిఆర్ ని గెలిపించిన హ్యాట్రిక్ సీఎం చేయాల్సిన బాధ్యత ఓటర్ల పై ఉందని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 3వ వార్డు పరిధిలో పాదయాత్ర నిర్వహించారు. బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్ తో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు.

3వ వార్డు పరిధిలోని కార్ఖానాలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో లాస్యనందిత మమేమయ్యారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ముఖ్యంగా ముస్లిం, మైనార్టీ పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలందరి బాగును పట్టించుకునే దివంగత ఎమ్మెల్యే సాయన్న మన మధ్య లేకపోయినప్పటికీ... ఆయనలాగా తాను కూడా ప్రజాసేవ చేస్తానని లాస్యనందిత భరోసా ఇచ్చారు.

**గులాబీ మేనిఫెస్టో అదుర్స్**

దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని, సంక్షేమ పథకాలకు తెలంగాణ కేరాఫ్ గా మారిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ప్రజా మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. 400 రూపాయలకే గ్యాస్ ఇస్తానని చెప్పడం గొప్ప విషయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పెన్షన్లు ఇస్తున్నారని.. ఇంకా పెంచుతానని చెప్పడం సీఎం కేసీఆర్ కే సాధ్యమన్నారు. కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమా పథకంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. కంటోన్మెంట్ లో గులాబీ హవా వీస్తోందని... దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలే తనను గెలిపిస్తాయని లాస్యనందిత తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన చూస్తుంటే.. తాను భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పాదయాత్రలో ముస్లిం, మైనార్టీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేసీఆర్ సర్కారుకే సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.ఈ పాదయాత్రలో బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పలువురు స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**పెద్ద అంబర్‌పేట, విశాల భారతి:** పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని కుంట్లూర్‌లో 'దేవా యూత్‌అసోసియేషన్ ఈదమ్మ గుడి ' ఆధ్వర్యంలో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. యూత్‌కమిటీ సభ్యులు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన చీరలు, వస్తువులు నిర్వాహకులు లక్కీ డ్రా తీశారు. ఈ డ్రాలో అమ్మవారి ప్రధాన చీర కుంట్లూరు.. తెలంగాణ నగర్ కు చెందిన వి. వర్ష అనే మహిళను వరించింది. ఈ కార్యక్రమంలో దేవా యూత్ అసోసియేషన్ ఈదమ్మ గుడి కుంట్లూర్ సభ్యులతో పాటు నిర్వాహకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్యాయంపై న్యాయం విజయం సాధిస్తుంది

- విజయ దశమి వేళా 3 గంటల మౌనదీక్ష
- సీబీఎన్ ఫ్యాన్స్



**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం రాజమండ్రి జైల్లో క్షీణిస్తోన్న సందర్భంగా ఆయనకు వాతావరణం అనుకూలించకున్న అయినను మానసికంగా శారీరకంగా దెబ్బ తీసేందుకు కుట్రలు చేస్తున్నారని ,వ్యవస్థను అడ్డం పెట్టుకొని అయనను నిర్బందించలేరని CBN ఫ్యాన్స్ అసిసోయేషన్ జాతీయ అధ్యక్షుడు తలారి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం విజయ దశమి సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఎదుట నేలపై" మౌన దీక్ష " నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు, ఓయూ పరిశోధన విద్యార్థి తలారి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ. చంద్రబాబు నాయుడు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యం తో బయటకు వచ్చి తెలుగు రాష్ట్రాలకు దేశానికి సేవాలు అందించాలని ఆకాంక్షించారు. ఆయన విడుదల అయిన రోజే మనకు పండుగ రోజని అన్నారు. చంద్రబాబు నాయుడుకు ఎలాంటి కనుదిష్టి , శని పీడ లాంటివి ఉన్న తొలగి పోవాలని అయిన చిత్రపటానికి దీక్ష అనంతరం దిష్టిగుమ్మడి కాయ హారతికర్పూరం వెలిగించి ఆశుభలు తొలగిపోయి శుభాలు కలగాలని ప్రార్ధించారు. నారా భువనేశ్వరి చేపట్టనున్న న్యాయం గెలుస్తుంది యాత్రను ఆశీర్వదించాలని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ గోపీ, అంజన్న, వినోద్, అశోక్, నాగరాజు లు పాల్గొన్నారు.



## కోదండరాంకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు

**అల్వాల్, విశాలభారతి:** జన సమితి పార్టీ వ్యవస్థాపకుడు కోదండరాంను అల్వాల్ జనసమితి పార్టీ నాయకులు కార్యకర్తలు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐదు నియోజకవర్గాలలో ఎమ్మెల్యే అభ్యర్థుల కేటాయింపులో భాగంగా పార్టీ ఏ కార్యాచరణతో ప్రజలలోకి వెళ్ళాలని చర్చించుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు భద్రగమ ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీనియర్ నాయకులు రెడ్డిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి దిశ నిర్దేశం





**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ ఘట్కేసర్ మండల పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ సీనియర్ నాయకులు చీపల శ్రీనివాస్ 28 డివిజన్ల యూత్ విభాగంలో ముఖ్య నాయకులను పిలిచి పార్టీ గెలుపు కొరకై దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి పులకండ్ల కీర్తనరెడ్డి, ఉప్పరి విజయ్ జి కుమార్,మోతె రాజు జక్కా ప్రవీణ్ మైసగుల్లా శ్రీకాంత్,మధు గౌడ్ శివ బింగి శ్రీకాంత్,బింగి యోగేష్,అంజి యాదవ్ దిలీప్ రెడ్డి లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
గురువారం,
26 అక్టోబర్ 2023
హైదరాబాద్





# ఎమ్మెల్యే అభ్యర్థులను కలిసిన బీసీ ఐక్య వేదిక నాయకులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** విజయదశమి (దసరా)పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి లో ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధమవుతున్న నాయకులను బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచందర్ యాదవ్, ఆధ్వర్యంలో బుధవారం కలిశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, మియాపూర్ బీసీ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్,స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ శ్రీరామ్ యాదవ్, బిసిఎఫ్ ప్రధాన కార్యదర్శి యాదయ్య, యువజన బీసీ అధ్యక్షులు తిరుపతి, బీసీ ఐక్య వేదిక కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జేరిపేటి జైపాల్, బిజెపి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్, కార్పొరేటర్ జగదీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్ లను కలిసి విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ నాయకులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ముఖ్య నాయకులు,కార్యకర్తలకు, తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు

- సర్వేనెంబర్ 63 లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత
- చర్యలు తప్పవంటూన్న తహసీల్దర్ హసీన

**మేడిపల్లి,విశాలభారతి:** ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని మేడిపల్లి తహసీల్దర్ హసీన అన్నారు. ఈ సందర్భంగా బుదవారం నాడు మేడిపల్లి మండలం బోడుప్పల్ లో సర్వె నంబర్ 63 లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపారు. దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్ పక్కన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన రెండు బేసిమెంట్లు , మూడు గుడిసెలు తన సిబ్బందితో వేళ్ళి నేల మట్టం చెసారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితె ఎంతటి వారైనైన ఉపేక్షించెదిలేదని హెచ్చరించారు.



# మంత్రి హరీష్ రావుకు దసరా శుభాకాంక్షలు

**మంత్రిని కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్**

**పటాన్ చెరువిశాలభారతి:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ దంపతులు కలిశారు. దసరా పండుగ పురస్కరించుకుని నగరంలోని మంత్రి నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి హరీష్ రావును దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# 'ప్రజలతో మమేకం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్ వాక్ చేశారు. సూర్యసాయి నగర్, జనచైతన్య కాలనీ, గంగిరెడ్డి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీల్లో కలియతిరిగారు. అక్కడి ప్రజలతో ముచ్చటించారు. అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని కాలనీ ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కొత్తకుర్మ కార్తీక్, మోహన్ గుప్తా, కొంతం యాదిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు అశ్విని, నాయకులు మేతరి శంకర్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# శంబిపూర్ రాజుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు

**మేడ్చల్ విశాలభారతి:** విజయదశమి దసరా పండుగ పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కే శ్రీనివాస్ (రాజు) శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. బుధవారం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తనను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ భాను, రుకేష్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..




# గాంధీని భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాం

- శేరిలింగంపల్లి లో గాంధీ హ్యాట్రిక్ విజయం ఖాయం
- బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఎంఎ ఖదీర్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లిలో ముచ్చటగా మూడోసారి ఆరేకపూడి గాంధీ హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా కృషి చేస్తామని హైదర్ నగర్ డివిజన్ మైనారిటీ సీనియర్ నాయకులు ఏంఏ ఖదీర్ అన్నారు. బుధవారం గుల్బర్గా లోని పుణ్య క్షేత్రం ఖాజా బందే నవాజ్ దర్గా లో గాంధీ గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి మైనారిటీ మత పెద్దలు మహమూద్ బేగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా గౌడ్ వాడి దర్గా ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హబీబ్,అష్రోబిన్ హాదీ,యాసిన్ మాలిక్,తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
గురువారం, 26 అక్టోబర్ 2023
హైదరాబాద్




# నవరాత్రి ముగింపు ఉత్సవాలు ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగిన పూజ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ముఖ్య అతిథి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ పాల్గొని అమ్మవారి కి ప్రతేక పూజలు నిర్వహించి,ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సంద్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారి కరుణ, కటాక్షం ఏళ్ల వేళల అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉరిటీ వెంకట్ రావు, వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, సుబ్బారావు మరియు కాలనీ వాసులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న 'ఎలా ఉన్నారు' స్కిట్



**పటాన్ చెరువిశాలభారతి:** గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ లోని మానసికశాస్త్ర (సైకాలజీ) విభాగం ఆధ్వర్యంలో 'ఎలా ఉన్నారు' (హౌ ఆర్ యూ) పేరుతో ఆకర్షణీయమైన స్కిట్లు ప్రదర్శించారు. కళలు, ప్రదర్శనల విభాగం సహకారంతో నిర్వహించిన ఈ స్కిట్లో మాటలే లేకుండా భావాలను, భావోద్వేగాలను, మానసిక స్థితి, మెదడుపై వాటి ప్రభావాలను చూపేలా సాగింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ రమిత్ రమేష్ మార్గదర్శనంలో ప్రతిభావంతులైన ఎం.సాయిస్పందన, ఐషాని, అధ్యా రాకేష్, యామినీ పద్మప్రియ, గ్రీష్మ, పవన్ శశాంక్ కశ్యప్, నిర్మా చౌదరి ఈ అపూర్వ ప్రదర్శనను రూపొందించారు. డివెజ్డ్ థియేటర్ అనేది ఒక సహకార ప్రక్రియ. ఇది సమిష్టి ప్రదర్శనను సృష్టిస్తుంది. భాగస్వామ్య పద్ధతుల ద్వారా సమిష్టి ప్రయోగాలు, కదలికలను మెరుగుపరచడం ద్వారా ఒకదానికొకటి జోడించబడిన అనుభూతిని సృ ష్టించి, ప్రేక్షకులు వాటికి సొంత అర్థాన్ని అన్వయించుకునేలా చేస్తుంది. ప్రేమ, దుఖం, నష్టం, పెరుగుదల, మార్పును అంగీకరించడం, విభిన్న వ్యక్తులతో శాంతిని పొందడం, ప్రేక్షకులుకళాకారుల మధ్య సరిహద్దులను చెరిపివేయడమే లక్ష్యంగా 'ఎలా ఉన్నారు' ప్రదర్శన సాగి, కళ అనేది జీవితానికి ప్రతిబింబం అని గుర్తుచేసింది. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ డీఆర్పీ చంద్రశేఖర్, సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్గేష్ నందినీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ స్కిట్ను తిలకించి, ప్రదర్శకులను అభినందించారు.





# బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

**గ్రామాల బిఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్**

**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మండలంలోని పూడూరు, రాజ బొల్లారం గ్రామాలలో బుధవారం నపు బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందిని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వారు మాట్లాడుతూ బూత్ కమిటీలు ఏర్పాటు అనంతరం ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సభ్యులు గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదావ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి, పూడూరు సర్పంచ్ బాబూ యాదవ్, ఎంపిటిసిలు రఘు, రాజు, మాజి సర్పంచ్ వెంకటేష్, మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పూడూరు ఎఫ్ఎసిఎస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు బాలు, పూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేశ్, నాయకులు రాజ మల్లారెడ్డి, మహేష్, కృష్ణ, నారాయణ, బిక్షపతి, రాకేష్, మోహన్ బాబు, శ్రీనివాస్, భాస్కర్, రాములు, లక్ష్మీ నారాయణ, శేఖర్ రెడ్డి, రమేష్, వెంకట్, లడ్డు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్యాలు

**మిగిసిన బతుకమ్మ ఉత్సవాలు**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో అల్ ఇండియా శారీ మేళ,బతుకమ్మ ముగింపు ఉత్సవం సందర్బంగా నారాయణి నాట్యాలాయ గురువు సంతోష్ కుమార్ తమంగ్ శిష్య బృందంచే ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఎంతగానో అలరించింది.పుష్పాంజలి, అలరిపు,గణేశా కౌతం,జతిస్వరం,శబ్దం,దశావతారం, కీర్తనం,కృతి, తిల్లాన,మంగళం అంశాలను అంకిత,పద్మ, భవ్య,హర్షిత,పియుషి,శరణ్య, రుచిత,వృందా,ఐశ్వర్య, సహస్ర, సిరిచందన,మిశ్క, పార్వతి,జనని,సోమా మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. సంజయ్ జోషి కథక్ నాట్య గురువులు రాజేంద్ర నియతి భరతనాట్యం గురువర్యులు, డాక్టర్ విజయపాల్ కూచిపూడి నాట్య గురువులు,డాక్టర్ ఆదిత్య కిరణ్ సంగీత గురువర్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# బీఆర్ఎస్ లో చేరిన జిన్నారం వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీ ఆకుల భార్గవ్



**పటాన్ చెరువిశాలభారతి :** అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో.. జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఖాజిపల్లి ఎంపీటీసీ ఆకుల భార్గవ్, బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) నియోజకవర్గ కన్వీనర్ ఓం ప్రకాష్, తదితరులు ఎమ్మెల్యే జిఎంఆర్, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.

**అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ...**

రాబోయే 40 రోజుల్లో పాటు ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తూ విషయంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లో చేరిన వారిలో..కాజిపల్లి వార్డ్ సభ్యురాలు ఆకుల ముత్యాలమ్మ, ఊట్ల మాజీ వార్డు సభ్యులు బిక్షపతి, ప్రవీణ్ చారి, రాంప్రకాష్, గంగు సత్యనారాయణ, గంగు వెంకటేష్, అబ్దుల్ హాఫీజ్, లక్ష్మమ్మ, జగదాంబ, బాబు, కుమార్, రాము, శ్రీను, సాయి, మహేష్, గణేష్ ఉన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి శోభాయాత్ర



**అమ్మవారి నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న దొంతిరి హరిశంకర్ రెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ యందు ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారు 9 రోజులు పూజలు అందుకున్న అమ్మవారి ఊరేగింపు నిమర్జన కార్యక్రమంలో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరీశంకర్ రెడ్డి . పాల్గొన్నారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో 25వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ,విహారికా కాలనీ సాయిల్స్ కాలనీ,క్రాంతి కాలనీలో మహిళలు పెద్దలు కాలనీవాసులు యువతీ యువకులు పాల్గొని అమ్మవారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

# ఐక్యంగా హస్తం నేతలు

- గెలుపే లక్ష్యంగా పనిచేయాలని
- రేవంత్ రెడ్డి సూచన.



**బోడుప్పల్,విశాలభారతి:** ఎమ్మెల్యే సీటు విషయంలో అసంతృప్తిగా ఉన్న జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, టీ.పీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఎట్టకేలకు సమ్మతించారు. ఈ మేరకు టీ.పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి హరివర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్ళి పార్టీలో సమాజిక సమీకరణాల వలన కొందరికి టికెట్ రాలేదని నచ్చచెప్పి భవిష్యత్తులో పార్టీ అన్ని రకాలుగా చూసుకుంటుందని అందుకోసం మనందరం ఐక్యాంగా పనిచేసి పార్టీని గెలిపించాలని సూచించారు. అనంతరం మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ తో కలిసి హరివర్ధన్ రెడ్డి ని టీ.పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నివాసానికి తీసుకెళ్ళి పార్టీని గెలిపించేందుకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ మీరంతా ఐక్యంగా పనిచేసి మల్లారెడ్డిని ఓడించాలని సూచనలు చేశారు. రేవంత్ రెడ్డి హామీ మేరకు ఇక అందరం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారు.